


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 121 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల మంగళవారం 6 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 121 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA TUE 6 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్... చైనాను దాటేసిన భారత్

- ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా భారత్
- 184 కొత్త పంట వంగడాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- దిగుబడి పెంచే విత్తనాల అభివృద్ధిలో కీలక ముందడుగు
- పప్పులు, నూనె గింజల ఉత్పత్తి పెంచాలని శాస్త్రవేత్తలకు సూచన



**పెన్ పవర్ డెస్క్:**బియ్యం ఉత్పత్తిలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా అవతరించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం ఢిల్లీలో వెల్లడించారు. భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా, చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 కొత్త వంగడాలను మంత్రి విడుదల చేశారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధిలో భారత్ గొప్ప విజయం సాధించిందని, ఇప్పుడు ప్రపంచ మార్కెట్లకు బియ్యాన్ని

వివరాలు 2లో..

## జగన్ సర్కారు అక్రమాలను కాగ్ బట్టబయలు చేసింది

- నకిలీ బిల్లులు, అనధికార పెన్షన్లతో ఖజానాకు భారీ నష్టం జరిగిందని విమర్శ
- పీపీపీ విధానం, భోగాపురం ఎయిర్‌పోర్టుపై వైసీపీది క్రెడిట్ చోరీ యత్నమని ధ్వజం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితోనే రాష్ట్రానికి కంపెనీలు క్యూ కడుతున్నాయని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**దేశంలోకి వచ్చిన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణమని ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అదే సమయంలో, గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని, కాగ్ నివేదిక ఈ అక్రమాలను బట్టబయలు చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతోనే ప్రపంచ దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని తెలిపారు.

వివరాలు 2లో..



## సీమకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయం తెలంగాణ అసెంబ్లీ వేదికగా వెల్లడయింది

- రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగడానికి చంద్రబాబే కారణమన్న భూమన
- రాయలసీమను తాకట్టు పెట్టారని మండిపాటు
- వైసీపీ హయాంలో జగన్ రూ. 7 వేల కోట్ల పనులు ప్రారంభించారని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగిపోవడానికి కారణం చంద్రబాబే అని ఆయన అన్నారు. సీమకు కూటమి ప్రభుత్వం ఎంత అన్యాయం చేస్తోందో తెలంగాణ అసెంబ్లీ

వివరాలు 2లో..

# వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు

- వీసీలు సంస్కరణల రాయబారులుగా పనిచేయాలన్న లోకేశ్
- జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర అని వెల్లడి
- పాఠ్యాంశాలు, పరిశ్రమల అవసరాల మధ్య అంతరం తగ్గాలని వ్యాఖ్యలు
- బోధన, ఉపాధి, పరిశోధనలపై వీసీలకు 5 కీలక సూచనలు



**పెన్ పవర్ డెస్క్:** వైస్ ఛాన్సలర్లు (వీసీలు) కేవలం పరిపాలన అధిపతులుగా మిగిలిపోకూడదని, విద్యారంగాన్ని నడిపించే నాయకులుగా, సంస్కరణల రాయబారులుగా పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమీక్షా సమావేశంలో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

తన పాదయాత్రలో ఎంతో మంది యువతను కలిశానని, సర్టిఫికెట్లు చేతిలో ఉన్నా ఉద్యోగాలు లేక గందరగోళంలో ఉన్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నానని తెలిపారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యలో ప్రధానంగా ఐదు అంశాలపై దృష్టి సారించాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాలని, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లు పెంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు. "డిగ్రీలు పూర్తిచేసినా ఉద్యోగం రాక మన విద్యార్థులు అమీర్‌పేటలో శిక్షణ పొందితే కానీ ఉద్యోగం సాధించలేకపోతున్నారు. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు, మన సంస్థల వైఫల్యం" అని

వివరాలు 2లో..

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇంటి వద్ద దుండగుడి కలకలం



- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసం వద్ద ఘటన
- ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఇంటి కిటికీ అద్దాలు పగిలిపోయినట్లు గుర్తింపు
- ఘటన జరిగినప్పుడు వాన్స్ కుటుంబం ఇంట్లో లేదన్న అధికారులు
- సీక్రెట్ సర్వీస్, స్థానిక పోలీసుల సంయుక్త దర్యాప్తు

వివరాలు 2లో..

## కోనసీమలో ఓఎన్జీసీ సైట్ వద్ద భారీ అగ్నిప్రమాదం...

### మంత్రులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

- కోనసీమ జిల్లా మలికిపురంలో ఓఎన్‌జీసీ డ్రిల్ సైట్‌లో గ్యాస్ లీక్
- మరమ్మతు పనుల సమయంలో భారీగా ఎగిసిపడిన మంటలు
- రెండు గంటల పాటు కొనసాగిన లీకేజీతో స్థానికుల్లో తీవ్ర భయాందోళన
- పరిస్థితి అదుపులోకి తెచ్చిన అధికారులు, సహాయక చర్యలు ముమ్మరం



**పెన్ పవర్ డెస్క్:**కోనసీమ జిల్లాలో తీవ్ర ఆందోళన నెలకొంది. మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్జీసీ డ్రిల్లింగ్ సైట్‌లో భారీ గ్యాస్ లీకేజీ జరిగి, పెద్ద ఎత్తున మంటలు

వివరాలు 2లో..

## మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక

- గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన సీఎం చంద్రబాబు
- రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య
- తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పారని కొనియాడిన సీఎం




**పెన్ పవర్ డెస్క్:**మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు

వివరాలు 2లో..

## గాలిలోని కాలుష్యంతో ఇంధనం..

### ఐఐటీ గువాహటి శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ




- గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను ఇంధనంగా మార్చే టెక్నాలజీ
- ఐఐటీ గువాహటి పరిశోధకుల సరికొత్త ఆవిష్కరణ
- సూర్యరశ్మిని ఉపయోగించి జూ2ను మిథనాల్ ఇంధనంగా మార్పు
- పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని తగ్గించడంలో కీలకం
- గ్రాఫిటిక్ కార్బన్ నైట్రైడ్, గ్రాఫీన్ మిశ్రమంతో ప్రత్యేక పదార్థం రూపకల్పన

వివరాలు 2లో..

## వృత్తి జీవితానికి 'ఏఐ' హానికరమని మాట్లాడటాన్ని ఆపేయాలి

- కృత్రిమ మేధలో భారీ మార్పులు వస్తాయన్న సత్య నాదెళ్ల
- మానవ సామర్థ్యాలను పెంచడానికి ఏఐ ఒక టూల్‌గా ఉంటుందన్న సత్య నాదెళ్ల
- ఏఐ పరిశ్రమ కొత్తదనం నుంచి మరిన్ని సవాళ్ల సమయంలోకి అడుగు పెట్టిందని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ) కారణంగా వృత్తి జీవితానికి హానికలుగుతుందనే వాదనలను నిలిపివేయాల్సిన సమయం ఆసన్నమైందని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. 'లుకింగ్ ఎహెడ్ 2026' పేరిట ఆయన తన బ్లాగ్‌లో పలు అంశాలను పంచుకున్నారు. కృత్రిమ మేధలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సాంకేతికతకు సంబంధించి, ప్రతి ఒక్కరూ కొత్తదనపు దశను అధిగమించి,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ప్రపంచంలో 140 మిలియన్ల అభాగ్య అనాథలు

18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఏదైనా కారణం వల్ల తల్లిదండ్రులలో ఒకరిని లేదా ఇద్దరినీ కోల్పోవడాన్ని అనాథగా నిర్వచించింది. తల్లిదండ్రులను కోల్పోవడం చాలా కష్టం, కానీ యుద్ధం కారణంగా తల్లిదండ్రులను కోల్పోవడం మరింత దారుణం. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల దుస్థితిని ఒకే రోజుకు పరిమితం చేయలేము, కానీ వారిని జీవితాంతం వేటాడుతూనే ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా, లక్షలాది మంది పిల్లలు యుద్ధం, ఇతర సంఘర్షణల కారణంగా అనాథలుగా మారారు, బాధాకరమైన పరిస్థితులకు గురవుతున్నారు. అనాథశ్రమాలలో పెరిగే పిల్లలు చాలా భావోద్వేగపరంగా, సున్నితంగా ఉండటానికి కారణాలుగా యుద్ధాలు, కరువుకాటకాలు, వ్యాధులు, పేదరికం లేదా ప్రత్యక్ష గాయాలు వంటి సమస్యలను ఎదుర్కొని ఉండవచ్చు.

**ప్రపంచవ్యాప్తంగా 140 మిలియన్ల అనాథలు:**

ప్రపంచవ్యాప్తంగా 140 మిలియన్లకు పైగా అనాథలు ఉన్నారు, వీరిలో ఆఫ్రికాలో 52 మిలియన్లు, కరేబియన్ - లాటిన్ అమెరికాలో 10 మిలియన్లు, ఆసియాలో 61 మిలియన్లు, తూర్పు ఐరోపా - మధ్య ఆసియాలో 7.3 మిలియన్లు ఉన్నారు. 95% అనాథలు 5 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలిగిన వారే ఉన్నారు. యుద్ధ మరణాలలో సగం మంది పౌరులు యుద్ధ అనాథలుగా ఆకలి, అనారోగ్యం, పోషకాహార లోపం, నిరక్షరాస్యత వంటి భయంకరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు. సుమారు 1,50,000 మంది పాలస్తీనియన్లు ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టగా, 70,000 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని భావిస్తున్నారు, వారిలో సగానికి పైగా మహిళలు మరియు పిల్లలు ఉండడం విచారకరం. అత్యంత దయనీయ స్థితిలో రోడ్లపై నిలబడి ఉన్న అనేక మంది యుద్ధ అనాథలకు భవిష్యత్తు అంధకారంగా మారింది. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధం సమయంలో గాజా జనాభా పూర్తిగా తగ్గిపోయింది. 2025 చివరి నాటికి రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసినప్పుడు దాదాపు 53,000 మంది పౌర మరణాలు సంభవించాయి. ప్రస్తుతం ఈ రెండు యుద్ధాల వల్ల అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో నివసిస్తున్న యుద్ధ అనాథల సంఖ్య గణనీయంగా పెరిగింది.

ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం-2026:

యుద్ధ అనాథలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించడానికి, వారి పెరుగుదల సమయంలో వారు ఎదుర్కొనే శారీరక, మానసిక, సామాజిక మార్పులను హైలైట్ చేయడానికి ప్రతి సంవత్సరం జనవరి 06న "ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవాన్ని" జరుపుకుంటారు. యుద్ధం వంటి అకాల, కఠినమైన సంఘటనలలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు బతికి ఉన్న కుటుంబ సభ్యులతో ఉండవలసి రావడం లేదా వారు అనాథశ్రమాల్లోకి చేరడం, పోషకాహార లోపాలు, వ్యాధుల వ్యాప్తి వంటి దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటారు. ఈ రోజున అనాథశ్రమాలకు గరిష్టంగా విరాళాలు అందించడం, అనాథలతో కొంత నాణ్యమైన సమయాన్ని గడపడానికి అనాథ గృహాలను సందర్శించడం, అనాథల దుస్థితిపై సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడానికి కార్యక్రమాలను నిర్వహించడం వంటివి ప్రణాళిక చేయవచ్చు. అనాథలకు సొంత తల్లిదండ్రులు లేరు, కానీ వారికి చాలా మంది మనలాంటి సామాజిక తల్లిదండ్రులు ఉన్నారు. ప్రపంచంలో ఒక రొట్టె ముక్క కోసం చనిపోతున్న వారు చాలా మంది ఉన్నారు, కానీ కొంచెం ప్రేమ, వెచ్చని కౌగిలింత కొరవడి చనిపోతున్న వారు ఇంకా చాలా మంది ఉన్నారు. అలాంటి అనాథలను అక్కున చేర్చుకొని మానవత్వం ఇంకా బతికే ఉందని రుజువు చేద్దాం

## సీమకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయం తెలంగాణ అసెంబ్లీ వేదికగా వెల్లడయింది

- మొదటి పేజి తరువాయి

వేదికగా వెల్లడయిందని చెప్పారు.

రాయలసీమను చంద్రబాబు తాకట్టు పెట్టారని భూమన మండిపడ్డారు. తెలంగాణ సీఎం రేవంత్ ప్రయోజనాల కోసం చంద్రబాబు సీమ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో రూ. 7 వేల కోట్లతో జగన్ పనులను ప్రారంభించారని తెలిపారు. రాయలసీమకు వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో చేశారని చెప్పారు. గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టుల ద్వారా భూములను సస్యశ్యామలం చేశారని చెప్పారు. వైఎస్ వారసుడిగా జగన్ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కొనసాగించారని తెలిపారు. చంద్రబాబు రాయలసీమ వాసిగా ఉండి కూడా ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శించారు.

# వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు

- మొదటి పేజి తరువాయి

మంత్రి లోకేశ్ అన్నారు. పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రతి వారం విద్యార్థులతో నేరుగా మాట్లాడేందుకు 'ఓపెన్ హౌస్' నిర్వహించాలని వీసీలను కోరారు. అందరి కృషితో రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయి సంస్థలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

**ఉన్నత విద్యలో 5 సవాళ్లు**

ప్రస్తుతం ఉన్నత విద్యారంగం ఐదు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోందని మంత్రి లోకేశ్ విశ్లేషించారు.

1. బోధన-అవసరాల మధ్య అంతరం: పరిశ్రమల అవసరాలకు, మనం బోధిస్తున్న పాఠ్యాంశాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం ఉంది. దీనివల్ల మన డిగ్రీలకు అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గుతోంది. ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ సైతం ఎప్పటికప్పుడు తమ పాఠ్యాంశాలను పూర్తిగా మారుస్తోందని, మనం కూడా కాలానుగుణంగా సిలబస్‌ను నవీకరించాలని సూచించారు.
2. ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు: ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు సరిగా లేకపోవడంతో మన డిగ్రీలకు విశ్వసనీయత కొరవడుతోంది. మన వర్సిటీల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు ఉద్యోగాలు సాధించలేకపోతుండగా, అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణతో ఉద్యోగాలు పొందుతున్నారని, ఇది విద్యార్థుల వైఫల్యం కాదని, మన విద్యాసంస్థల వైఫల్యమని స్పష్టం చేశారు.
3. ప్రయోజనం లేని పరిశోధనలు: పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మారాలి. నీటికొరత, వాతావరణ మార్పులు వంటి సమస్యలకు వర్సిటీలు పరిష్కారాలు చూపాలి.
4. పరిపాలనా భారం: అధ్యాపకులు, వీసీలు బోధన కంటే పరిపాలనపైనే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ఈ పాత పద్ధతులు వీడి, అకడమిక్ ప్రమాణాలపై దృష్టి సారించాలి.
5. విద్యార్థుల అనుభవంలో లోపాలు: విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, మానసిక మద్దతు కొరవడుతోంది. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

**భవిష్యత్ కార్యాచరణ ఇదే**

ఈ సవాళ్లను అధిగమించేందుకు పాత పద్ధతులను విడనాడి, విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. రాబోయే పదేళ్లలో రానున్న ఉద్యోగాల్లో 80 శాతం ఇప్పటికి తెలియని రంగాల్లోనే ఉంటాయని, అందుకు తగ్గట్టుగా యువతను సిద్ధం చేయాలన్నారు. పరిశ్రమలతో అనుసంధానం పెంచి, ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లను తప్పనిసరి చేయాలన్నారు. వర్సిటీలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను వినియోగించుకోవాలని, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇందుకు చక్కటి ఉదాహరణ అని తెలిపారు. ఈ సమావేశంలో హెచ్ఆర్‌డీ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇంటి వద్ద దుండగుడి కలకలం

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసం వద్ద సోమవారం తెల్లవారుజామున కలకలం రేగింది. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సీక్రెట్ సర్వీస్, సిన్సినాటి పోలీసులు సంయుక్తంగా ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే, ఒహాయో రాష్ట్రంలోని సిన్సినాటి నగరంలో సోమవారం అర్ధరాత్రి దాటాక సుమారు 12:15 గంటలకు జేడీ వాన్స్ నివాసం సమీపంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పరుగెడుతున్నట్లు సీక్రెట్ సర్వీస్ సిబ్బంది గుర్తించారు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఇంటి కిటికీ అద్దాలు పగిలిపోయి ఉండటాన్ని గమనించారు. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని అధికారులు స్పష్టం చేశారు. సెలవుల అనంతరం ఆదివారమే ఆయన వాషింగ్టన్ డీసీకి బయలుదేరి వెళ్లినట్లు తెలిసింది. అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించే ప్రయత్నం చేయలేదని ప్రాథమికంగా భావిస్తున్నారు. అతడు ఉపాధ్యక్షుడిని లక్ష్యంగా చేసుకుని ఈ చర్యకు పాల్పడ్డాడా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై వైట్ హౌస్ లేదా సీక్రెట్ సర్వీస్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# గాలిలోని కాలుష్యంతో ఇంధనం.. ఐఐటీ గువాహటి శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ

పర్యావరణ పరిరక్షణ, హరిత ఇంధన ఉత్పత్తి దిశగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) గువాహటి పరిశోధకులు ఒక కీలక ముందడుగు వేశారు. గాలిలోని హానికారక కార్బన్ డై ఆక్సైడ్‌ను (జూఇ) సూర్యరశ్మి సహాయంతో మిథనాల్ ఇంధనంగా మార్చగల ఒక సరికొత్త పదార్థాన్ని (ఫోటోకెటలిస్ట్) విజయవంతంగా అభివృద్ధి చేశారు. ఈ పరిశోధన వివరాలను ప్రతిష్ఠాత్మక 'జర్నల్ ఆఫ్ మెటీరియల్స్ సైన్స్' ప్రచురించింది.

పెట్రోలియం ఆధారిత ఇంధనాల వాడకం వల్ల వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ పెరిగిపోతూ పర్యావరణానికి, భూతాపానికి కారణమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీరుస్తూనే, పర్యావరణానికి హాని కలగకుండా చూసేందుకు ఈ కొత్త టెక్నాలజీ దోహదపడుతుంది. థర్మల్ పవర్ ప్లాంట్లు, సిమెంట్, ఉక్కు, పెట్రోకెమికల్ పరిశ్రమల నుంచి వెలువడే జూఇను ఇంధనంగా మార్చడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

గతంలో గ్రాఫిటిక్ కార్బన్ నైట్రైడ్ అనే పదార్థంతో ఇలాంటి ప్రయత్నాలు జరిగినా, శక్తి నష్టం కారణంగా అవి విఫలమయ్యాయి. అయితే, ఐఐటీ గువాహటి బృందం గ్రాఫిటిక్ కార్బన్ నైట్రైడ్‌కు 'ఫ్యూ-లేయర్ గ్రాఫీన్'ను జోడించి ఈ సమస్యను అధిగమించింది. గ్రాఫీన్ కలపడం వల్ల ఈ మిశ్రమం సూర్యరశ్మిని సమర్థవంతంగా గ్రహించి, శక్తి నష్టాన్ని తగ్గించి, ఎక్కువ సేపు చురుకుగా పనిచేస్తున్నట్లు పరిశోధనలో తేలింది. 15 శాతం గ్రాఫీన్ ఉన్న మిశ్రమం అత్యంత మెరుగైన ఫలితాలను ఇచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు.

"ఈ పరిశోధన పర్యావరణ సమస్యలను తగ్గించడంతో పాటు, హరిత ఇంధన ఉత్పత్తికి ఎంతగానో దోహదపడుతుంది" అని ఐఐటీ గువాహటి కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ మహుయా దే వివరించారు. తదుపరి దశలో ఈ టెక్నాలజీని పెద్ద ఎత్తున పరిశ్రమలలో వాడేందుకు వీలుగా అభివృద్ధి చేయాలని పరిశోధక బృందం లక్ష్యంగా పెట్టుకుంది.

# జగన్ సర్కారు అక్రమాలను కాగ్ బట్టబయలు చేసింది

- మొదటి పేజి తరువాయి

**కాగ్ నివేదికతో అక్రమాలు బట్టబయలు**

గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై కాగ్ ఇచ్చిన నివేదికను జగన్ ఓసారి చదువుకోవాలని వెంకట్రావు హితవు పలికారు. "సీఎఫ్ఎంఎస్‌లో డూప్లికేట్ బిల్లులను గుర్తించే వ్యవస్థ లేకపోవడంతో 1,41,917 బిల్లులకు అదనంగా రూ.968 కోట్లు చెల్లించారు. ఎలాంటి లిమిట్ చెక్ లేకుండా 2,545 మందికి అనధికారికంగా పెన్షన్లు చెల్లించి రూ.218.15 కోట్ల నష్టం చేకూర్చారు. పీడీ అకౌంట్ల నుంచి అధికారులకు తెలియకుండానే రూ.71,568 కోట్లు లాప్స్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ లోటు రూ.13,899 కోట్ల నుంచి రూ.43,487 కోట్లకు, ఆర్థిక లోటు రూ.52,508 కోట్లకు పెరిగిందని కాగ్ తేల్చింది. అప్పులు తెచ్చి అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం రూ.7,244 కోట్లే. దీనిపై జగన్ సమాధానం చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

**పీపీపీ, భోగాపురంపై ఎదురుదాడి**

రాష్ట్రంలో పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న వైసీపీపై ఆయన మండిపడ్డారు. దేశంలోని పంజాబ్, బెంగాల్, యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాలు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తుంటే, ఇక్కడ మాత్రం వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. "రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టే బదులు, సలహాదారులకు రూ.680 కోట్లు పెట్టే బదులు రెండు మెడికల్ కాలేజీలు పూర్తి చేయొచ్చు. పీపీపీ విధానంపై నాతో బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా?" అని సవాల్ విసిరారు.

ఇక భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని, ఐదేళ్లు నిర్మాణాన్ని గాలికి వదిలేసి ఇప్పుడు తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతోనే పనులు వేగవంతమై ట్రయల్ రన్ విజయవంతమైందని ఆయన స్పష్టం చేశారు.

**పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ**

బ్యాంక్ ఆఫ్ బరోడా-సీఎంఈఐ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, గడిచిన 9 నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడులలో 25.3 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో నిలిచిందని వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు.

"సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత శ్రమ వల్లే ఫార్చ్యూన్ 500 కంపెనీలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. మా హయాంలో గన్నవరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న అశోక్ లేల్యాండ్ కంపెనీ, వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఉత్పత్తి ప్రారంభించలేదు. ఇప్పుడు మా ప్రభుత్వం రాగానే విశ్వాసంతో ఉత్పత్తి మొదలుపెట్టింది. మేధా టవర్స్‌లో మంత్రి లోకేశ్ మరిన్ని ఐటీ కంపెనీలను ప్రారంభించారు. కానీ, రాష్ట్రానికి మంచి జరగడం వైసీపీకి ఇష్టం లేదు" అని ఆయన అన్నారు.

# బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్... చైనాను దాటేసిన భారత్

- మొదటి పేజి తరువాయి

ఎగుమతి చేసే ప్రముఖ దేశంగా మారిందని అన్నారు. ఈ కొత్త వంగడాలను సాధ్యమైనంత త్వరగా రైతులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చేందుకు పప్పుధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలోని గత 11 ఏళ్లలో 3,236 అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ఆమోదం తెలిపినట్లు గుర్తుచేశారు. వాతావరణ మార్పులు, కరవు, నేలల లవణీయత వంటి సవాళ్లను తట్టుకునేలా ఈ కొత్త వంగడాలను రూపొందించినట్లు వివరించారు. ఒకప్పుడు ఆహార కొరత ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు ప్రపంచ దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే స్థాయికి చేరిందని చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఐసీఏఆర్, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విత్తన కంపెనీల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు.

# వృత్తి జీవితానికి 'ఏఐ' హానికరమని మాట్లాడటాన్ని ఆపేయాలి

- మొదటి పేజి తరువాయి

వాస్తవ ప్రపంచంపై దాని ప్రభావం పట్ల దృష్టి సారించాలని సూచించారు.

మానవ సామర్థ్యాలను పెంపొందించడానికి ఏఐ ఒక సాధనంగా ఉపయోగపడుతుందని, ఇది మానవులకు ప్రత్యామ్నాయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో ఉత్పత్తి రూపకల్పన, సామాజిక అంశాల ప్రాముఖ్యతను గుర్తించాలని ఆయన అన్నారు. ఏఐ పరిశ్రమ కొత్తదనపు దశ నుంచి సవాళ్లతో కూడిన సమయంలోకి ప్రవేశించిందని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా వేలాది కంపెనీలకు సేవలందించిన ఆఫీస్, విండోస్ సాఫ్ట్‌వేర్ స్థానంలో ఏఐ ఏజెంట్లను వినియోగించాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోందని ఆయన తెలిపారు.

ఏఐను స్వతంత్ర మేధస్సుగా పరిగణించరాదని ఆయన అభిప్రాయపడ్డారు. మానవ ఆలోచనలను మెరుగుపరిచే, ప్రజల లక్ష్యాల సాధనకు తోడ్పడే ఒక సాధనంగా దీనిని చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఏఐని ఏ విధంగా వినియోగిస్తారనే దానిపై ఈ సాంకేతికత వినియోగం ఆధారపడి ఉంటుందని తెలిపారు. కోపైలట్, అనుబంధ ఉత్పత్తులను బలోపేతం చేయడానికి, మరింత ఆధునిక ఏఐ నమూనాలపై మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెడుతోందని ఆయన వెల్లడించారు.

# మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక

- మొదటి పేజి తరువాయి

మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు. "'నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం' అని గర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్" అని ప్రశంసించారు. 1985లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భాషను సులభంగా పరిరక్షించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. "ప్రస్తుతం ఎన్నో కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మనం తెలుగులో మాట్లాడితే చాలు, అవి సమాధానం చెబుతున్నాయి. టైప్ చేయడం రాని వారు కూడా సాంకేతికత సాయంతో భాషను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడింది" అని వివరించారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, వాటిని భావి తరాలకు అందించేందుకు ఇలాంటి మహాసభలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి 3న ప్రారంభమైన ఈ మహాసభలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జిల్లాలో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ లు... -జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్..

బాపట్ల, జిల్లా ఇన్చార్జ్.. పెన్ పవర్, జనవరి 05: 5.1.26.జనవరి 05 : రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు ప్రతి మండలం, రెవిన్యూ డివిజన్ లలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలోని రైతులు తమ భూమి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రైతులు తమ సమస్యలపై సంబంధిత తహసిల్దార్, రెవెన్యూ డివిజన్, కలెక్టర్ కార్యాలయాల వద్ద పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి మీరు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో పొందే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన నామమాత్రపు రుసుము కేవలం రూ.40 నుంచి రూ.100లు చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. అలాగే రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయాల్లో పొందే సేవలపై ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి కేవలం రూ.40 నుంచి రూ.100లు రుసుము చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఇదే పద్ధతిలో రెవెన్యూ క్లినిక్ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొందే సేవలపై కలెక్టరేట్ కు వెళ్లి కేవలం రూ.40 నుంచి రూ.100లు నామ మాత్రము రుసుము చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# 'వీబీ- జీ రామ్ జీ'తో ఉపాధికి మరింత గ్యారంటీ...

### ఉపాధి హామీ కూలీలకు 125 రోజుల పనిదినాలు... -పథకం అమల్లో జవాబుదారీతనం, పారదర్శకత....

### ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ కట్టా. నాగేశ్వరరావు






'వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' ('వీబీ- జీ రామ్ జీ') తో ఉపాధికి మరింత గ్యారంటీ లభిస్తుందని కారంపూడి ఏపీవో కట్టా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గ్రామ సచివాలయం 1 లో 'వీబీ- జీ రామ్ జీ' పథకంపై గ్రామసభను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్-2047 మిషన్ లక్ష్యలకు అనుగుణంగా, ఆధునిక గ్రామీణ అవసరాలకు తగినట్లుగా పాత పథకంలో మార్పులు చేసి ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం సంవత్సరంలో 125 రోజులు ఉపాధికి హామీ ఇస్తుందన్నారు. దీని ద్వారా వారి ఆదాయాన్ని 25 శాతం పెంచుతుందన్నారు. ఉపాధికి హామీ ఇవ్వటం ద్వారా కరువు కారణంగా ఏర్పడే ప్రజల వలసలను నివారిస్తుందన్నారు.మౌలిక వసతుల కల్పనకు ప్రధానంగా ప్రజలకు నీటి భద్రత, గ్రామీణ ప్రధాన మౌలిక వసతులు, జీవనోపాధి మౌలిక వసతులు, వాతావరణ పరిస్థితులను స్థిరీకరించే (వాతావరణ మార్పుల వల్ల కలిగే దుష్ప్రభావాలను నిరోధించటం) పనులు అనే నాలుగు అంశాలపై ఈ పథకం దృష్టి పెట్టిందన్నారు.ఈ పథకం చెరువులు, కుంటల వంటి నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నీటి వనరుల పునరుద్ధరణ ద్వారా వ్యవసాయానికి నీటి వసతితోపాటు భూగర్భ జల మట్టం పెంచేందుకు వీలు కలుగుతుందన్నారు. పక్కా రోడ్లు, గ్రామాల అనుసంధానం, అత్యవసరమైన సేవల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమిస్తుందన్నారు. డిజిటల్ హాజరు, కూలీలకు నేరుగా వేతనాల చెల్లింపు, డాటా ఆధారిత ప్రణాళికల ద్వారా జవాబుదారీతనాన్ని పెంచుతుందన్నారు. పంటలు వేసే, కోసే కాలాల్లో రైతులకు కూలీల కొరత రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల పాటు పనులను నిలిపివేసే అవకాశం ఈ పథకం కల్పిస్తుందన్నారు.అవినీతి నిరోధానికి, మోసాలను గుర్తించేందుకు కృత్రిమ మేధ ఆధారిత వ్యవస్థతో పథకంపై పర్యవేక్షణకు కేంద్ర, రాష్ట్రాల సంయుక్త స్టీరింగ్ కమిటీ ఉంటుందన్నారు. ఈ పథకంపై గ్రామ పంచాయతీ పర్యవేక్షణ అధికారాలను విస్తృతం చేయటంతో పాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. తద్వారా పథకం అమలులో పారదర్శకత ఉంటుందన్నారు. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారంపూడి సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, ఎన్డీఏ కూటమి నేతలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి:

### హెల్మెట్ ధరించడం బరువు కాదు బాధ్యత:-చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్:



పిట్టల వానిపాలెం పెన్ పవర్ న్యూస్:
హెల్మెట్ వినియోగంతో ప్రమాదాల నుంచి రక్షణ లభిస్తుందని హెల్మెట్ తలకు భారం కాదని రక్షణ ఇస్తుందని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ అన్నారు . బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చందోలు హైవేలో రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ ద్విచక్ర వాహనం నడిపి ప్రతి ఒక్కరూ ..ద్విచక్ర వాహనానులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన వాహన పత్రాలు వెంట ఉండాలని సూచించారు.. అలాగే మద్యం సేవించే వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా ప్రమాదలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు అభ్యర్థించారు.రోడ్డు ప్రమాదంలో ఎవరు ప్రాణాపాయం చెందకూడదనే సంకల్పంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని... యువత మానసిక ఆరోగ్యం, మత్తు దుర్వినియోగం ప్రభావాలు, రోడ్ సేఫ్టీ, యువతలో చైతన్యం వంటి ముఖ్య అంశాలపై చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ ప్రసంగించారు. యువత తమ లక్ష్యలను స్పష్టంగా నిర్ణయించుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రోడ్లపై జాగ్రత్తగా నడుచుకోవడం, హెల్మెట్ సీటుబెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలనీ, ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన అన్నారు.

# చిలకలూరిపేటలో నిబంధనలకు పాతర అర్ధరాత్రి వేళ

# ఇష్టారాజ్యంగా రోడ్ల కటింగ్

### -మున్సిపల్ అధికారుల కళ్లు గప్పి పనులా? లేక కుమ్మక్కయ్యారా?

### -సామాన్యుడికి ఒక న్యాయం.. వ్యాపార సంస్థలకు మరో న్యాయమా?

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 05:
చిలకలూరిపేట : పట్టణంలో రోడ్ల పరిస్థితి దారుణంగా తయారవుతోంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గుంతల రహిత రోడ్ల కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే, పేటలో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను తవ్వేస్తూ ప్రజల సొత్తును వృధా చేస్తున్నారు. తాజాగా రజక కాలనీ సమీపంలో జరిగిన సంఘటన

**అర్ధరాత్రి ఆపరేషన్.. ఆదివారం అడ్వాంటేజ్**

రజక కాలనీ మెయిన్ టర్నింగ్ నుంచి నేషనల్ హైవే ఎదురుగా ఉన్న ఒక పెట్రోల్ బంకు వరకు దాదాపు 200 నుండి 250 అడుగుల మేర టాప్ కరెక్షన్ కోసం సిమెంట్ రోడ్డును ఇష్టానుసారంగా పగలగొట్టారు. కేవలం ఒక ట్యాప్ కనెక్షన్ కోసం రోడ్డును ధ్వంసం చేయడం గమనార్హం.అధికారులు సెలవులో ఉండే ఆదివారాన్ని సాకుగా తీసుకుని, శనివారం అర్ధరాత్రి నుంచి తెల్లవారే లోపు ఈ పనిని కానిచ్చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు ఈ విషయం తెలిసే జరుగుతుందా? లేక వారి కళ్లు గప్పి చేస్తున్నారా? అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**సామాన్యుడికి చుక్కలు.. బడా బాబులకు హక్కులా?**

సాధారణ పౌరుడు ఒక ట్యాప్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే, మున్సిపల్ కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వస్తోంది. కానీ, పెట్రోల్ బంకులు లేదా పెద్ద సంస్థల విషయానికి వస్తే రాత్రికి రాత్రే రోడ్లు కట్ చేసి కనెక్షన్లు ఇచ్చేయడం వెనుక ఉన్న మర్మమేంటని స్థానికులు నిలదీస్తున్నారు.cప్రభుత్వం రోడ్ల మరమ్మతుల కోసం కష్టపడుతుంటే, కొందరు స్వార్థపరులు ఇలా రోడ్లను ధ్వంసం చేయడం వల్ల ప్రజా ధనం వృధా అవుతోంది. అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలి.c

**ఉన్నతాధికారులు స్పందించాలి**

ఇంత భారీ స్థాయిలో రోడ్డు కటింగ్ జరుగుతున్నా క్షేత్రస్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ మరియు ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు దీనిపై తక్షణమే చర్యలు



తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై జరిమానా విధించి, ధ్వంసమైన రోడ్డును పునర్నిర్మించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# డిజిటల్ పర్యవేక్షణతో పారదర్శకంగా వీ బీ-జీ రామ్ జీ అమలు..

### -గ్రామీణ కూలీలకు 125 రోజుల ఉపాధి హామీ..

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 05:
యడ్లపాడు: గ్రామీణ ఉపాధి హామీ పథకం మరింత బలోపేతం కానుందని జిల్లా ఉపాధి హామీ విభాగ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఈవూరి బూసిరెడ్డి తెలిపారు. సోమవారం యడ్లపాడు గ్రామ పంచాయతీలో నిర్వహించిన వికసిత్ భారత్ఉగ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)-వీబీ-జీ రామ్ జీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పాత పథకంలో సవరణలు చేసి ఆధునిక గ్రామీణ అవసరాలకు అనుగుణంగా ఈ పథకాన్ని రూపుదిద్దినట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం ప్రకారం సంవత్సరానికి 125 రోజులు ఉపాధి హామీ లభిస్తుందని తెలిపారు. దీనివల్ల కూలీల ఆదాయం కనీసం 25 శాతం పెరుగుతుందన్నారు. ఈ అవకాశంతో కరువు ప్రాంతాల్లో ప్రజల వలసలు తగ్గి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాబోతోందని పేర్కొన్నారు.ఈ పథకం నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారించిందని బూసిరెడ్డి తెలిపారు. అనంతరం ఎంపీడీవో వి. హేమలతదేవి మాట్లాడుతూ నీటి భద్రత, గ్రామీణ మౌలిక సదుపాయాలు, జీవనోపాధి అభివృద్ధి, వాతావరణ మార్పుల ప్రభావ నిరోధం. చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల అభివృద్ధి, పునరుద్ధరణ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తారని చెప్పారు.దీని ద్వారా వ్యవసాయానికి అవసరమైన నీటి వసతి మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల నిల్వలుపెరుగుతాయని వివరించారు. పక్కా రోడ్లు, గ్రామాల అనుసంధానం, అవసరమైన సేవల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఉద్ధరించవచ్చన్నారు.పథకం అమల్లో పారదర్శకతకు డిజిటల్ హాజరు, నేరుగా వేతనాల చెల్లింపు, డాటా ఆధారిత ప్రణాళిక, కృత్రిమ మేధ ఆధారిత పర్యవేక్షణ వ్యస్థలను అమలు చేస్తారని తెలిపారు. రాష్ట్రాలు పంటల వేసే, కోసే కాలాల్లో రైతులకు కూలీల కొరత తలెత్తకుండా 60 రోజులపాటు పనులను నిలిపివేసే అధికారాన్ని వినియోగించుకోవచ్చన్నారు. అవినీతిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త స్టీరింగ్ కమిటీ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు. గ్రామ పంచాయతీల పర్యవేక్షణ అధికారాలు పెంచడంతోపాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత మానిటరింగ్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యడ్లపాడు సర్పంచ్ కారుచోళ హేమ, కార్యదర్శి ఎన్. బాపిరాజు, ఎంపీడీవో బి.హేమలతాదేవి, ఏపీవోడి.సుందరరావు, సచివాలయ సిబ్బంది, ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.




# కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పిడిఎస్ బియ్యం తరలిస్తున్న రెండు వాహనాలను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ బృందం...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 05.
గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆధ్వర్యంలోని టాస్క్ ఫోర్స్ బృందం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి, పేకాట, కోడి పందాలు, సింగిల్ నంబర్ లాటరీ, ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్, వ్యభిచారం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ప్రత్యేక దృష్టి సారించి, ఆ కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపడుతున్నారు.దీనిలో భాగంగా కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతానగరం రైల్వే గేట్ వద్ద పిడిఎస్ రైస్ ను తరలిస్తున్నారని టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రాబడిన సమాచారాన్ని ఎస్ బి సీఐ గారికి తెలియపరిచిటాస్క్ ఫోర్స్ సీఐ ఆదేశాల మేరకు కొత్తపేట సిబ్బందితో కలిసి రైడ్ నిర్వహించి, పిడిఎస్ బియ్యం తరలిస్తున్న
(1) ఏపీ 39టీమ్ 1229 అనే నంబర్ కలిగిన వాహనాన్ని, వాహనం నడుపుతున్న బల్లాల. అంజిబాబు అనే అతన్ని అదుపులోకి తీసుకుని వాహనంలో ఉన్న 50 కేజీల బరువున్న 50 బస్తాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.
(2) ఏపీ 39యూయూ 0428 అనే నెంబర్ కలిగిన వాహనాన్ని, వాహనం నడుపుతున్న కుంటిగర్ల. ఏడుకొండలు అనే అతన్ని అదుపులోకి తీసుకుని, వాహనంలో ఉన్న 50 కేజీల బరువున్న 40 బస్తాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.
(మొత్తం 4.5 టన్నులు, 90 బస్తాలు)
2 వ్యక్తులు
2 సెల్ ఫోన్లు
2 పిడిఎస్ రైస్ తో ఉన్న వాహనాలు తదుపరి విచారణ కొరకు కొత్తపేట పోలీస్ స్టేషన్ వారికి అప్పగించగా, విచారణ అనంతరం కొత్తపేట పోలీస్ వారు కేసు నమోదు చేయడం జరిగింది.
పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు



# ముల్లపూడి ఉదయ శంకర్ కు సేవా జ్యోతి జాతీయ స్థాయి అవార్డు...



పెన్ పవర్, గుంటూరు, జనవరి, 05.
ప్రముఖ వ్యాపారవేత్త, సమాజ సేవకులు ఉదయ్ శంకర్ సావిత్రి బాయ్ పూలే మెమోరియల్ ఆర్గనైజేషన్ ద్వారా సేవాజ్యోతి జాతీయస్థాయి అవార్డును అందజేసినట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కే కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు ఆదివారం విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో వీరికి ఈ అవార్డు అందజేసినట్లు పేర్కొన్నారు ఈ అవార్డు కింద సర్టిఫైట్ గోల్డ్ మెడల్ షీల్డ్ ప్రశంస పత్రము అందజేసినట్లు వివరించారు గుంటూరు పరిసర ప్రాంతాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అక్కడ పేద ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానము సంపాదించుకున్నారు వృద్ధులకు వస్త్రాలు ఉచితంగా పంపిణీ చేయడం పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవడం ఉచిత రక్త దాన శిబిరాలు నిర్వహించటం వంటి పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ నేటి యువతకు మార్గదర్శకులుగా ఉన్నారు వీరి సేవలను గుర్తించి వీరికి సేవా జ్యోతి జాతీయ స్థాయి పురస్కారాన్ని అందజేశామని కృష్ణమూర్తి స్పష్టం చేశారు ఇది లా ఉండగా ముళ్ళపూడి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ ఈ అవార్డుతో తనకు బాధ్యత మరింతగా పెరిగిందని అన్నారు వీడికి ఈ అవార్డు రావడం పట్ల వేరే అభిమానులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు



# ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 04:

చిలకలూరిపేట: మన అమెరికా తెలుగు సంఘం వారి ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామంలోని కందిమళ్ళ శారదాంబ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరుగుతున్న ఉచిత మెగా వైద్య శిబిరమునకు ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ . అమెరికాలో స్థిరపడిన మన తెలుగు బిడ్డలు పెంట్యాల శ్రీధర్ ,దొండపాటి దినేష్,జాష్టి వెంకట్ ల సహకారంతో ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ వైద్య శిబిరం నందు ప్రముఖ వైద్యులు డాక్టర్ కందిమళ్ళ అంకమ్మ చౌదరి , డాక్టర్ కందిమళ్ళ తేజస్వి , డాక్టర్ యన్. వీరభద్రయ్య , డాక్టర్ చిగురుపాటి రామారావు , డాక్టర్ బొల్లినేని శిరీష , డాక్టర్ కొల్లా




అమర్ , డాక్టర్ మాదాల కృష్ణ చైతన్య , డాక్టర్ బి సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 800 మంది వరకూ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని వైద్య సలహాలతో పాటు ఉచిత మందులు కూడా అందుకున్నారు. ఈ శిబిరం నందు పాల్గొన్న వైద్యులకు, ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి కి ముఖ్య అతిథి మర్రి రాజశేఖర్ చేతుల మీదగా వారికి చిరు సన్మానం చేసి నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సహాయం చేయడానికి తమకు అవకాశం కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమునకు సోమేపల్లి వెంకట సుబ్బయ్య సభాధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సోమేపల్లి వాసు , నిర్వాహకులు పెంటేల వెంకటసుబ్బయ్య , పెంటేల రఘునాథ బాబు, జంపాని వెంకటేశ్వర్లు , ఇంటూరి చిన ముక్కంటేశ్వర్లు , ధూళిపాళ్ల పెద వె వెంకటేశ్వర్లు , ఇంటూరి రవికుమార్ , ఇంటూరి అశోక్ , ఇంటూరి శేషగిరి , కొప్పాకు వెంకటేశ్వర్లు , కొల్లా శ్రీనివాసరావు , ధూళిపాళ్ళ వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.



# చాయ్ విత్ జనసైనిక్స్ కార్యక్రమం..



పెన్ పవర్, గుంటూరు, జనవరి, 04.

గుంటూరు నగరంలోని స్థానిక 02 వ డివిజన్ సీతారామ్ నగర్ 5వ లైన్ వద్ద జనసేన డివిజన్ నాయకులు గుణ్ణం సాయిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన చాయ్ విత్ జనసైనిక్స్c కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ముందుగా మన నాయకులు 02 వ డివిజన్ లో జనసేన పార్టీ స్థానిక నాయకులతో, జనసైనికులతో సంభాషించడం జరిగింది వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు మరియు పార్టీ బలోపేతం కోసం డివిజన్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్యలు ప్రజల వద్ద నుండి, జనసైనికుల నుండి తెలుసుకోవడం జరిగింది. 02 వ డివిజన్ లో ఆకతాయి లు రోడ్ల వెంబడి అల్లర్లు చేస్తూ స్థానిక ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని స్థానికులు వివరించారు. నీటి పైపులు లీకేజీలు ఉన్నాయి అని తెలిపారు వెంటనే అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకి విజ్ఞాపన చెయ్యడం అలాగే మేయర్,కమిషనర్ తో మాట్లాడటం జరిగింది. అదేవిధంగా డివిజన్లో పర్యటిస్తున్నప్పుడు మహిళలు వారి యొక్క సమస్యలను తెలియజేయడం జరిగింది కథ ప్రభుత్వం కేటాయించిన సెంటు భూమి పట్టాలు మాత్రమే మాకు ఇచ్చారని వాటికి సంబంధించిన స్థలం మాకు ఇంతవరకు చూపించలేదని దాదాపుగా మా కాలనీలో ఒక 70 మంది కుటుంబాలకు ఈ విధంగా ఇళ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నామని గాదె వెంకటేశ్వర గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సత్వర పరిష్కారం వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మరియు సీతానగర్ 03 వ లైన్ లో గత కొన్ని రోజులుగా మెయిన్ వాటర్ పైప్లైన్ లీకై నీరు వృధా అవుతుండటం గమనించి కమిషనర్ కి ఫోన్ చేసి సమస్యను వివరించడం జరిగింది త్వరలోనే కమిషనర్ ఆ ప్రదేశాన్ని పర్యటించి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ నాయకులు, కార్పొరేటర్లు, నగర కమిటీ నాయకులు, వీరమహిళా విభాగం నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి క్షత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాల అలంకరణ మహా నైవేద్య ప్రసాదాలు వితరణ !

## -శ్రీ వాసవి క్షత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాల అలంకరణ మహా నైవేద్య ప్రసాదాలు వితరణ !

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 04:

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ(చిన్న) పర్యవేక్షణలో కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన, శ్రీ వాసవి మహిళా మండలి సహకారంతో స్థానిక శ్రీ వాసవి క్షత్రములోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం నందు ధనుర్మాస మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ ధనుర్మాసం నెల రోజులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకములను శ్రీ వాసవి క్షత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని డా. కొల్లూరి అన్నారు.

ఈ సందర్భంగా కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన, శ్రీ వాసవి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు సహస్ర దీపాల అలంకరణ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించి తిరుప్పావై గోవింద నామాలు విష్ణు సహస్రనామం సౌందర్యలహరి పారాయణలను అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు.

ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఆరు రకములు ప్రసాదముల మహా నైవేద్యాన్ని శ్రీ వెంకటేశ్వర



స్వామి వారికి సమర్పించారు.

వేకువ జాము నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు జై వాసవి జై జై వాసవి గోవింద నామస్మరణతో శ్రీ వాసవి క్షత్రం ఆలయం మారు మ్రోగింది ఈ సందర్భంగా ధనుర్మాసం నెల రోజులు పూజలు నిర్వహించే వారితోపాటు భక్తులు 400 మంది పాల్గొని పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన 6 రకముల మహా నైవేద్య ప్రసాదములను స్వీకరించారు.

పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు



దేసు శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శి కోడూరి రమేష్ జవ్వాజి నాగు కార్యవర్గ సభ్యులు జల్లూరి సత్యనారాయణ శ్రీ వాసవి మహిళా మండలి సలహాదారులు కొల్లూరి మంజులత కొమ్మూరి సుధారాణి అధ్యక్షురాలు మామిడి సావిత్రి ప్రధాన కార్యదర్శి కొల్లూరి పద్మ కోశాధికారి కొమ్మూరి సుమన కేసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ప్రధాన కార్యదర్శి జవ్వాజి మాధవి కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం 11 సూత్రాలు అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ జల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక..కమిషనర్ పులి శ్రీనివాసులు..

???పెన్ పవర్, గుంటూరు, జనవరి, 04.

గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం c ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికc (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు...




# భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజపేయి విగ్రహా అవిష్కరణ..

## -బిజెపి జిల్లా అధ్యక్షలు చెరుకూరు తిరుపతిరావు..

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 04.

లక్ష్మపురం కూడలి నందు అత్యంత వైభవోపేతంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అటల్ మోడీ సుపరిపాలన యాత్ర రాష్ట్ర కన్వీనర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ విచ్చేశారు

విగ్రహ ఆవిష్కరణ లక్ష్మపురం సర్కిల్ ను వాజపేయ్ సర్కిల్ గా నామకరణం చేస్తున్నాము

విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉంది

సమైక్య వాదంతో అటల్ రాజకీయాలు చేశారు

అన్ని ప్రధాన నగరాల్లో ఆయన విగ్రహావిష్కరణ చేస్తున్నాం

మచ్చలేని నాయకుడు అటల్ జీ

ఆయన నాయకత్వం అందరిని ఆకట్టుకుంది

అభివృద్ధికి నమూనా వాజపాయ్

విభిన్న సిద్ధాంతాలున్న పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు



అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి తెచ్చారు

రాజకీయ చైతన్యానికి మారుపేరైనా గుంటూరులో విగ్రహావిష్కరణ చేయడం సంతోషం

యువతకు ఈ విగ్రహం స్ఫూర్తినిస్తుందని భావిస్తున్నాం

అవినీతి మరక లేకుండా ఉన్న వ్యక్తి

ఆయన వ్యక్తిత్వం, కవిత్వం అందరిని ఇప్పటికి అలరిస్తాయిటెలికాం విప్లవం తెచ్చిన మహనీయుడు

పొలిటికల్ కనెక్టివిటీ ద్వారా ఐదు ఏళ్ళు పాలన చేసిన మచ్చలేని వ్యక్తి



ఆయన ఐదు సంవత్సరాల పాలన ఫలాలనే ఇప్పుడు అనుభవిస్తున్నాంపశ్చిమ శాసనసభ్యులు గళ్ళా మాధవి మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు కాదు ఒక పార్టీకి మాత్రమే చెందిన వ్యక్తి కాదు దేశం గర్వించే మహోన్నత నాయకుడు ఒకవైపు కార్గిల్ యుద్ధంలో దేశ భద్రతకు గట్టి నిర్ణయాలు తీసుకుంటూనే, మరోవైపు సౌభ్రాతృత్వం, శాంతి కోసం కృషి చేసిన అరుదైన నాయకుడు ఆయన. ఈ రెండు కోణాలు ఒకే వ్యక్తిలో కనిపించడం అటల్ జీకి మాత్రమే సాధ్యమైంది “అటలు అనే పేరుకు తగ్గట్టే ఎవరూ విడదీయలేని దృఢ సంకల్పం కలిగిన నాయకుడు భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి స్ఫూర్తితో నేటి రాజకీయ నాయకులంతా ఆయన ఆశయాలను మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా లక్ష్మపురం జంక్షన్‌ను “వాజ్‌పేయి సర్కిలు గా నామకరణం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. అటల్ జీ ఆశయాలు ఎప్పటికీ మనకు మార్గదర్శకమే.

నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూలి బహుముఖ ప్రజ్ఞాశాలి అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాన్ని నగర పురవీధుల్లో ఆవిష్కరించుకోవడం మంచి పరిణామం అని వారి జీవిత చరిత్రను తెలిపే విధంగా ఈ దేశానికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు తెలిపే విధంగా, అలాగే రాజకీయాల్లో ఉండే ప్రతి ఒక్కరూ మనమందరం వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 04:

చిలకలూరిపేట: శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు cగుడ్ మార్నింగ్ చిలకలూరిపేటc కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 34 వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మద్దిబోయిన శివ, 8 వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , యూనిట్ ఇంచార్జి ఇనగంటి జగదీష్ , వడితే అంజి నాయిక్ , పట్టణ పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ముస్తఫా , శిఖ నాగరాజు , 34 వార్డు పార్టీ అధ్యక్షులు వడితే గోవింద నాయక్ , ప్రధాన కార్యదర్శి జంగా సురేష్ , జరపల మోతి బాయ్ , బాణావతు రమేష్, నాయక్ , ఎన్.సాంబశివ నాయక్ , ఎన్. రమేష్ నాయక్, అఖిలా భాయి , నంబూరి అంజి , బాణావతు చిన్నానాయక్ , బాణావతు శివ నాయక్, వంకదరు సుబ్బారావు , సామ్యూల్ జాను ,స్వాతి బాయ్ , షేక్ గౌస్ భాష, శివకృష్ణ , బాణావతు శివ నాయక్ , శ్రీకాంత్ , హనుమాన్ సింగ్ , అబ్దుల్లా , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి స్పష్టమైన పరిష్కారం చూపాలి

**-రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 255 అర్జీలు, పిజిఆర్ఎస్ లో 139 దరఖాస్తుల స్వీకరణ**
**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**



పెన్ పవర్, జనవరి 04:నంద్యాల, జనవరి 05 :- ప్రజల సమస్యలను సీరియస్‌గా పరిగణించి ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదేవిధంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించి 255 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ వేదిక ద్వారా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి స్పష్టమైన నిర్ణయాలతో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, అధికారులు మరింత బాధ్యతతో, చొరవతో మరియు వేగవంతంగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. రీ-ఓపెన్ అయిన దరఖాస్తులు, ఎస్ఎల్ఏ గడువు మించిన అర్జీలు, వీఐపీ గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత కాలపరిమితిలోగా వాటిని క్లియర్ చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సమగ్ర కుటుంబ సర్వేను జనవరి నెలాఖరు నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సర్వేకు సంబంధించి సచివాలయ సిబ్బంది నిర్ణీత గడువులో పనులు పూర్తిచేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొత్తపల్లి మండలంలో 31, పగిడ్యాల మండలంలో 43, ఆత్మకూరు (అర్బన్)లో 46, ఆత్మకూరు (రూరల్)లో 47, చాగలమర్రి మండలంలో 68, కోవెలకుంట్ల మండలంలో 78, కొలిమిగుండ్ల మండలంలో 15, బేతంచెర్ల మండలంలో కేవలం ఒక సర్వే మాత్రమే పూర్తయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక్కో సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 కుటుంబాల సర్వే పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించి, ఆర్డీఓలు, డివెల్డీఓలు, స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలు

?నంద్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ నారాయణరెడ్డి రుద్రవరం మండలం కొత్తూరు నుంచి గుండెంపాడు వరకు రహదారి సంబంధిత సమస్యపై జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత వివరాలు పరిశీలించి నివేదిక సమర్పించాల్సిందిగా వెంటనే తహశీల్దార్‌ను ఆదేశించారు.

?ఆత్మకూరు మండలానికి చెందిన రత్నమ్మ తన యావదాస్తిని కుమారులు స్వాధీనం చేసుకొని తన బాగోగులు పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షమ చట్టం ప్రకారం తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత కుమారులదేనని వారికి అవగాహన కల్పించి, ఆమె బాగోగులు చూసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆత్మకూరు ఆర్డీఓను ఆదేశించారు.

?దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మంగలి నాగేశ్వరరావు తాను వైకల్యంతో బాధపడుతున్నందున వైకల్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన 139 అర్జీదారుల సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# గుంటూరులో పెన్ పవర్ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర డైరీ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహణ..

పెన్ పవర్,గుంటూరు: జనవరి, 04.



పెన్ పవర్ తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీ ప్రారంభోత్సవ కార్యక్రమం గుంటూరు నగరంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు మరియు అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, పెన్ పవర్ తెలుగు దినపత్రిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, నిజమైన వార్తలను ప్రజల ముందుకు తీసుకువస్తున్నదని ప్రశంసించారు.

పెన్ పవర్ తెలుగు దినపత్రిక గుంటూరు జిల్లా ఇన్చార్జి మామిడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, "సమాజంలో సత్యం, న్యాయం కోసం కలం ద్వారా పోరాటం చేయడమే మా లక్ష్యం. పాఠకుల ఆశీర్వాదంతో మరింత బలంగా ముందుకు సాగుతున్నాము" అని తెలిపారు. నూతన సంవత్సర డైరీ ప్రతి ఒక్కరికీ ఉపయోగకరంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధతో రూపొందించామని అన్నారు.

కార్యక్రమంలో, డైరీని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ డైరీ ప్రారంభోత్సవం గుంటూరు నగరంలో మీడియా వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. పెన్ పవర్ తెలుగు దినపత్రిక భవిష్యత్తులో మరింత ప్రజాదరణ పొందాలని కార్యక్రమానికి హాజరైనవారు ఆకాంక్షించారు...

# బోటు దగ్ధమైన మత్స్యకారుని కుటుంబానికి వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

రేపల్లె పెన్ పవర్, జనవరి 04:

నిజాంపట్నం మండలం నిజాంపట్నం గ్రామానికి చెందిన సున్నంపూడి గోవిందరాజు బోటు శనివారం రోజున హార్బర్ నుండి చేపల వేటకు బయలుదేరుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైపోయింది ఈ విషయం తెలిసిన రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా॥ఈవూరు గణేష్ గోవిందరాజులు ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించడమే కాకుండా పార్టీ అన్ని విధాల వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా నిజాంపట్నం మండల కన్వీనర్ యార్లగడ్డ వెంకట రాంబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**- ప్రహరాజపాలెం,కోదూరు గ్రామస్తుల రేషన్ కష్టాలకు ముగింపు.**
**- 10 కిలోమీటర్ల దూరం వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే బియ్యం పంపిణీ.**
**- ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు.**

పాతపట్నం పెన్ పవర్, జనవరి 04:

ప్రజల కష్టాలను గుర్తించి,వారికి ఇచ్చిన హామీని త్వరితగతిన నెరవేర్చడంలో పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) తన ప్రత్యేకతను చాటుకున్నారు. పాతపట్నం మండలం కోదూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రహరాజపాలెం, కోదూరు గ్రామాల ప్రజల రేషన్ సమస్యను ఆయన పరిష్కరించారు.గతంలో కోదూరు పంచాయతీ ప్రజలు రేషన్ కోసం సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న పద్మాపురం గ్రామానికి వెళ్లాల్సి ఉండేది.సరైన రవాణా ప్రజలకు లేకపోవడం,అక్కడ మొబైల్ సిగ్నల్ సమస్యల వల్ల బయోమెట్రిక్ పడక ఒకటికి రెండుసార్లు తిరగాల్సిన పరిస్థితులు నెలకొనేవి.ఈ ఇబ్బందులపై గత డిసెంబర్ నెలలో గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.ప్రజల కష్టాలను విన్న ఎమ్మెల్యే గోవిందరావు, జనవరి నాటికి స్థానికంగానే రేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అన్న మాట ప్రకారం, అధికారులతో మాట్లాడి జనవరి నెల నుంచే ప్రహరాజపాలెం గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ జరిగింది.దీనివల్ల ప్రహరాజపాలెం మరియు కోదూరు గ్రామ ప్రజలకు ప్రయాణ భారంతో పాటు సమయం కూడా ఆదా అవుతోంది.తమ సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే ఎంజీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జడ్పీ పాఠశాలలకు 500, గిరిజన పాఠశాలలకు 121 ముస్తాబు కిట్ల పంపిణీ

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



పెన్ పవర్, జనవరి 04:నంద్యాల, జనవరి 05 :- పాఠశాల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నంద్యాల జిల్లాలోని 235 జిల్లా పరిషత్ పాఠశాలలకు 500 ముస్తాబు కిట్లు, గిరిజన ప్రాంతాల పాఠశాలలు మరియు వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 500 ముస్తాబు కిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డికి కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశుభ్రత అలవాట్లను చిన్న వయసులోనే అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ప్రతి తరగతి గదిలో "ముస్తాబు కార్నర్" ఏర్పాటు చేసి కిట్ లో వున్న అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండే విధంగా ఈ కిట్ల వినియోగం జరగాలని, పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. అలాగే చేతులు కడుక్కునే సరైన విధానం, గోళ్లు కత్తిరించడం, జుట్టు శుభ్రత, మరుగుదొడ్డి వినియోగం వంటి అంశాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రతను ఎలా పాటించాలన్న విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే విధంగా అవగాహన కల్పించబడుతోందన్నారు.అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లోని వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లను అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డోన్, బేతంచెర్ల మున్సిపల్ కమిషనర్ల సహకారంతో మరో 50 కిట్లను గురుకుల పాఠశాలలకు అందజేస్తున్నామన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ నుంచి 150 కిట్లు, వ్యవసాయ శాఖ నుంచి 30 కిట్లు సేకరించి బీసీ, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పరిశుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ముస్తాబు" కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, నూతన సంవత్సర సందర్భంగా పూల బొకేల స్థానంలో ముస్తాబు కిట్లను అందజేయాలని జిల్లా అధికారులకు సూచించగా, ఆ మేరకు అధికారులు స్పందించి ముస్తాబు కిట్లు అందజేయడాన్ని కలెక్టర్ అభినందించారు.

# కృపా భారతి చారిటబుల్ ట్రస్టు ద్వారా 80 కుటుంబాలకు చీరలు పంపిణీ.

**- కేబిసీటీ చెర్మెన్ రెవ: కృపారావు ద్వారా పేదలకు వస్త్రాలు బహుకరణ.**
**- బి సి టి ద్వారా పేదలకు ఉచిత సేవలు అందిస్తున్న పాస్టర్ కృపారావు.**




వి ఆర్ పురం జనవరి 4 పెన్ పవర్, జనవరి 04:

పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలం బి సి కాలనికో ఉన్న కృపా భారతి చారిటబుల్ ట్రస్టు పౌండర్ అండ్ చెర్మెన్ రెవ: కృపారావు ద్వారా ఈ రోజు పేద ప్రజలకు 80 కుటుంభలకు ఉచితంగా చీరల పంపిణీ చేశారు.ఈ రోజు బిసి కాలనిలో ఉన్న ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి ఆవరణంలో చీరాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కృపా భారతి చారిటబుల్ ట్రస్టు చెర్మెన్ కృపారావు మాట్లాడుతూ భాగవంతుడు నాకు కలగ చేసిన దంట్లో పేదలకు ఎదో విధముగా సహాయం చెయ్యాలని నా ఆశ.ఇంతకు ముందు మా కృపా భారతి చారిటబుల్ ట్రస్టు ద్వారా నిత్యావసర సరుకులు 5 గ్రామాల ప్రజలకు పంపిణీ చేసాము.5 గ్రామాల్లో క్రిస్టమస్ తో పాటు వచ్చిన వారు అందరికి భోజనాలు పెట్టాము. బి సి కాలనిలో గత కొంత కాలంగా 24 మంది పెదపిల్లలకు ఉచిత ట్యూషన్ తో పాటు ఉచిత భోజనం ఏర్పాటు చేసి నడిపిస్తున్నాము అని బి టి సి చెర్మెన్ తెలియచేశారు.భౌసక్తిలో ఇంతకన్నా ఎక్కువ కార్యక్రమంలు ప్రజలకి చెయ్యాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కృపారావు, బి టి సి సెట్రర్ భారతి,ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి కోఉపాస్టర్స్, కమిటీ పెద్దలు.సంఘ విశ్వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి ఎన్ఎండి ఫరూక్

## -పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన రాష్ట్ర మంత్రి ఫరూక్

పెన్ పవర్, జనవరి 04:

నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మైనారిటీ సంక్షమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆయన, సుమారు లక్షలాది రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు భూమి పూజలు నిర్వహించారు.

**అభివృద్ధి పనుల వివరాలు:**

మల్దర్ పేట: ఇక్కడ ఉన్న లేడీస్ కమ్యూనిటీ టాయిలెట్స్ వద్ద మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను నూతనంగా నిర్మించనున్న ఆర్.సీసీ అవుట్‌ఫాల్ డ్రెయిన్ పనులకు మంత్రి ఫరూక్ భూమి పూజ చేశారు.

పద్మావతి నగర్ (13వ వార్డు): పట్టణ సుందరీకరణలో భాగంగా అలైన్ సోలి నుంచి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు నూతనంగా నిర్మించనున్న డివైడర్ పనులకు శ్రీకారం చుట్టారు.నందమూరి నగర్ (37వ వార్డు): ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య మెరుగుదల కోసం కొత్తగా నిర్మించనున్న సీసీ డ్రెయిన్స్ (సిమెంట్ కాలువలు) నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు వార్డు ఇన్చార్జిలు, వార్డు ముఖ్య నాయకులు, క్లస్టర్లు, బూతు ఇన్చార్జిలు, స్థానిక మున్సిపల్ అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాబర్, కోహ్లీలలో ఎవరిది బెస్ట్ కవర్ డ్రైవ్.. మిల్లర్ సమాధానమిదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో చూడముచ్చటగా ఉండే షాట్ ఏదైనా ఉందంటే అది కవర్ డ్రైవ్. ఎన్ని ఇన్నోవేటివ్ షాట్స్ వచ్చినప్పటికీ కవర్ డ్రైవ్ స్థానం ప్రత్యేకం. క్రికెట్ ప్రారంభం నుంచి కవర్ డ్రైవ్ కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. చాలా మంది క్రికెటర్లు తమ కవర్ డ్రైవ్ తో అభిమానులని కన్నుల విందు చేస్తారు. ప్రస్తుత జనరేషన్ లో కవర్ డ్రైవ్ లో బెస్ట్ ఎవరంటే టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ, పాకిస్థాన్ టాప్ బ్యాటర్ బాబర్ అజామ్ ఈ లిస్ట్ లో ఉంటారు. ఈ షాట్ ఆడడంలో వీరిద్దరు వారికి వారే సాటి. ప్రస్తుత క్రికెట్ లో కవర్ డ్రైవ్ విషయానికి వస్తే కొంతమంది కోహ్లీని బెస్ట్ అంటే మరికొందరు బాబర్ అని చెబుతారు. కోహ్లీ, బాబర్ లో ఎవరు బెస్ట్ కవర్ డ్రైవ్ ప్లేయర్ అనే విషయాన్ని సౌతాఫ్రికా విధ్వంసకర ఆటగాడు డేవిడ్ మిల్లర్ చెప్పుకొచ్చాడు. ఒక పోడ్ కాస్ట్ లో మిల్లర్ కు వరల్డ్ క్రికెట్ లో కోహ్లీ, బాబర్ లలో ఎవరు బెస్ట్ కవర్ డ్రైవ్ ప్లేయర్ అని ప్రశ్న ఎదురైంది. ఈ ప్రశ్నకు మిల్లర్ తన సమాధానం చెప్పాడు. కోహ్లీ కంటే బాబర్ అజామ్ కవర్ డ్రైవ్ బాగుంటుందని చెప్పుకొచ్చాడు. మిల్లర్ సమాధానానికి పాకిస్థాన్ క్రికెట్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. తమ క్రికెటర్ బాబర్.. కోహ్లీ కంటే మంచిగా కవర్ డ్రైవ్ చేయగలడని చెప్పుకొస్తున్నారు. ప్రస్తుతం మిల్లర్ సౌతాఫ్రికా ప్రీమియర్ లీగ్ లో పార్ల్ రాయల్స్ తరపున ఆడుతున్నాడు. ఇటీవలే జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో రూ. 2 కోట్ల బేస్ ప్రైస్ కు రాజస్థాన్ రాయల్స్ మిల్లర్ ను సొంతం చేసుకుంది. కోహ్లీ విషయానికి వస్తే విజయ్ హజారీ ట్రోఫీ మరో మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్ తో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కు కోహ్లీ ఎంపికయ్యాడు. అద్భుతమైన ఫామ్ లో ఉన్న కోహ్లీ బ్యాటింగ్ చూడడానికి తొలి వన్డే కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరోవైపు బాబర్ అజాం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ ఆడుతూ బిజీగా ఉన్నాడు. తొలిసారి ఈ లీగ్ ఆడుతున్న బాబర్.. ఆశించిన స్థాయిలో రాణించడంతో విఫలమవుతున్నాడు.


# బాబర్, కోహ్లీలలో ఎవరిది బెస్ట్ కవర్ డ్రైవ్.. మిల్లర్ సమాధానమిదే!

**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో చూడముచ్చటగా ఉండే షాట్ ఏదైనా ఉందంటే అది కవర్ డ్రైవ్. ఎన్ని ఇన్నోవేటివ్ షాట్స్ వచ్చినప్పటికీ కవర్ డ్రైవ్ స్థానం ప్రత్యేకం. క్రికెట్ ప్రారంభం నుంచి కవర్ డ్రైవ్ కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. చాలా మంది క్రికెటర్లు తమ కవర్ డ్రైవ్ తో అభిమానులని కన్నుల విందు చేస్తారు. ప్రస్తుత జనరేషన్ లో కవర్ డ్రైవ్ లో బెస్ట్ ఎవరంటే టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ, పాకిస్థాన్ టాప్ బ్యాటర్ బాబర్ అజామ్ ఈ లిస్ట్ లో ఉంటారు. ఈ షాట్ ఆడడంలో వీరిద్దరు వారికి వారే సాటి. ప్రస్తుత క్రికెట్ లో కవర్ డ్రైవ్ విషయానికి వస్తే కొంతమంది కోహ్లీని బెస్ట్ అంటే మరికొందరు బాబర్ అని చెబుతారు. కోహ్లీ, బాబర్ లో ఎవరు బెస్ట్ కవర్ డ్రైవ్ ప్లేయర్ అనే విషయాన్ని సౌతాఫ్రికా విధ్వంసకర ఆటగాడు డేవిడ్ మిల్లర్ చెప్పుకొచ్చాడు. ఒక పోడ్ కాస్ట్ లో మిల్లర్ కు వరల్డ్ క్రికెట్ లో కోహ్లీ, బాబర్ లలో ఎవరు బెస్ట్ కవర్ డ్రైవ్ ప్లేయర్ అని ప్రశ్న ఎదురైంది. ఈ ప్రశ్నకు మిల్లర్ తన సమాధానం చెప్పాడు. కోహ్లీ కంటే బాబర్ అజామ్ కవర్ డ్రైవ్ బాగుంటుందని చెప్పుకొచ్చాడు. మిల్లర్ సమాధానానికి పాకిస్థాన్ క్రికెట్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. తమ క్రికెటర్ బాబర్.. కోహ్లీ కంటే మంచిగా కవర్ డ్రైవ్ చేయగలడని చెప్పుకొస్తున్నారు. ప్రస్తుతం మిల్లర్ సౌతాఫ్రికా ప్రీమియర్ లీగ్ లో పార్ల్ రాయల్స్ తరపున ఆడుతున్నాడు. ఇటీవలే జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో రూ. 2 కోట్ల బేస్ ప్రైస్ కు రాజస్థాన్ రాయల్స్ మిల్లర్ ను సొంతం చేసుకుంది. కోహ్లీ విషయానికి వస్తే విజయ్ హజారీ ట్రోఫీ మరో మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్ తో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కు కోహ్లీ ఎంపికయ్యాడు. అద్భుతమైన ఫామ్ లో ఉన్న కోహ్లీ బ్యాటింగ్ చూడడానికి తొలి వన్డే కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరోవైపు బాబర్ అజాం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ ఆడుతూ బిజీగా ఉన్నాడు. తొలిసారి ఈ లీగ్ ఆడుతున్న బాబర్.. ఆశించిన స్థాయిలో రాణించడంతో విఫలమవుతున్నాడు.




# రీ ఎంట్రీలోనే సారధ్య బాధ్యతలు: కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్.. సూర్య, దూబేలతో జట్టు పటిష్టం

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ గాయం నుంచి పూర్తిగా కోలుకొని గ్రౌండ్ లో అడుగుపెట్టనున్నారు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్ తో జరగబోయే వన్డే సిరీస్ కు వైస్ కెప్టెన్ గా ఎంపికైన అయ్యర్.. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారీ ట్రోఫీలో ముంబై కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించనున్నాడు. కివీస్ తో సిరీస్ కు ముందు అయ్యర్ దేశవాళీ క్రికెట్ లో రెండు మ్యాచ్ లాడి ఫామ్ లోకి రావాలని చూస్తున్నాడు. మూడు నెలల తర్వాత బ్యాట్ పట్టిన శ్రేయాస్.. రీ ఎంట్రీలోని తమ జట్టుకు లీడ్ చేయనున్నాడు. శార్దూల్ ఠాకూర్ స్థానంలో శ్రేయాస్ కెప్టెన్సీ చేయనున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో మిగిలిన మ్యాచ్‌లకు గాయం కారణంగా తప్పుకున్న శార్దూల్ ఠాకూర్ స్థానంలో శ్రేయాస్ జట్టులోకి వస్తాడని ముంబై క్రికెట్ అసోసియేషన్ సోమవారం (జనవరి 5) ధృవీకరించింది. షెడ్యూల్ ప్రకారం మంగళవారం (జనవరి 6) జైపూర్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో ఆడబోయే మ్యాచ్‌తో ఈ ముంబై స్టార్ క్రికెటర్ పోటీ క్రికెట్‌లోకి తిరిగి రానున్నాడు. ముంబై స్క్వాడ్ లో సూర్యకుమార్ యాదవ్, శివం దూబే కూడా ఉండడంతో జట్టు మరింత పటిష్టంగా మారింది. గురువారం (జనవరి 8) పంజాబ్‌తో ముంబై తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో కూడా అయ్యర్ ఆడే అవకాశం ఉంది. టీమిండియా వన్డే వైస్ కెప్టెన్ గా శ్రేయాస్ అయ్యర్ కొనసాగుతున్నాడు. గత నెలలో సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్ కు అయ్యర్ గాయం కారణంగా దూరమయ్యాడు. గాయంతో ఇబ్బందిపడుతున్న శ్రేయాస్ డిసెంబర్ చివర్లో పూర్తి ఫిట్ నెస్ సాధించాడు. స్టులకు కొన్ని నెలల పాటు దూరంగా ఉంటానని చెప్పిన ఈ టీమిండియా వన్డే వైస్ కెప్టెన్.. టీ20 జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నాడు. దీంతో వన్డే క్రికెట్ లో మాత్రమే కనిపిస్తున్నాడు. మూడు నెలల తర్వాత రీ ఎంట్రీ ఇస్తున్న అయ్యర్ దేశవాళీ క్రికెట్ లో ఎలా రాణిస్తాడో ఆసక్తికరంగా మారింది. ఆస్ట్రేలియాతో మూడో వన్డే ఆడుతూ అయ్యర్ గాయపడ్డాడు. క్యాచ్ ఆదుకునే క్రమంలో అయ్యర్ డైవ్ చేయడంతో అతని పక్కటెముకలకు గాయమైంది.




# 'వారణాసి' టీజర్‌తో సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది!



సోనమ్ బజ్వా స్టైలిష్ అవుట్‌ఫిట్స్ ఫోటోను షేర్ చేసింది

జక్కన్న అత్యంత భారీ స్థాయిలో నభూతో నభవిష్యతి అనే విధంగా తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ మూవీ -వారణాసి-. సూపర్ స్టార్ మహేష్‌బాబు, గ్లోబల్ బ్యూటీ ప్రియాంకా చోప్రా జంటగా నటిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన టైటిల్ అండ్ కాన్సెప్ట్ రివీల్ వీడియో సినిమాపై అంచనాల్ని పెంచేసింది. హాలీవుడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్న ఈ మూవీని ఐమ్యాక్స్ వెర్షన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇందులో మహేష్ రుద్రగా కనిపించబోతున్న విషయం తెలిసిందే.



ఈ మూవీ కోసం మహేష్ భారతీయ ప్రాచీన యుద్ధ కళ అయినటువంటి కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందు కోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. దీంతో మహేష్ క్యారెక్టర్‌పై సర్వత్రా చర్చ మొదలైంది. ఇదిలా ఉంటే ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడటం, వరల్డ్ ఫేమస్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ సైతం ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిని చూపించడంతో -వారణాసి- టాక్ ఆఫ్ ది వరల్డ్‌గా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీని దాదాపు రూ.1300 కోట్లు భారీ బడ్జెట్‌తో తెరైకి తీసుకొస్తున్నారని తెలుస్తోంది.ప్రస్తుతం చిత్రీకరణదశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త నెట్టింట వైరల్ అవుతోంది. రీసెంట్‌గా విడుదల చేసిన ఈ మూవీ టీజర్ సినిమా వరల్డ్‌ని పరిచయం చేయడం, అబ్బుర పరిచే సన్నివేశాలు, త్వాపర యుగానికి, కలియుగానికి లింక్ చేస్తూ చూపించిన టీజర్ సినీ లవర్స్‌ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. వారణాసి, ఆస్టరాయిడ్ శాంభవి, రోస్ ఐస్ షెల్ఫ్...అంబొసెల్లి వైల్డర్‌నెస్, వనాంచల్ ఉగ్రభట్టి గుహ..త్రేతాయుగం నాటి లంకా నగరం...వారణాసి మణికర్ణిక ఘాట్ వంటి కీలక ప్రదేశాలని లింకప్ చేస్తూ కథని నడిపిస్తున్న తీరు సినీ లవర్స్‌ని ఆశ్చర్యానికి గురి చేసింది.వరల్డ్ వైడ్‌గా ఈ వీడియోతో హాట్ టాపిక్‌గా మారిన వారణాసి టీజర్ సరికొత్త రికార్డు సృష్టించబోతోంది. ఈ మూవీ టీజర్‌ని పారిస్‌లోని లే గ్రాండ్ లెక్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించబోతున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తియినట్టుగా తెలిసింది. ఇలా లే గ్రాండ్ లెక్స్‌లో ప్రదర్శితం అవుతున్న తొలి భారతీయ మూవీ టీజర్‌గా -వారణాసి- టీజర్ చరిత్ర సృష్టించబోతోంది. జనవరి 5న రాత్రి 9 గంటలకు లే గ్రాండ్ లెక్స్ లో ప్రదర్శించబోతున్నారు.ఇండియన్ మూవీస్‌ని పారిస్‌లో రిలీజ్ చేసే సంస్థ ఆన్నా ఫిలింస్ వారు ఈ వార్తని కన్ఫర్మ్ చేశారు. భారీ స్క్రీన్‌పై అత్యున్నతమైన సాంకేతికతతో టీజర్‌ను ప్రదర్శించనుండటంతో వారణాసి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. -ఆర్ ఆర్ ఆర్-ని ప్రపంచ సినీ దిగ్గజాల దృష్టికి తీసుకురావడం కోసం భారీ స్థాయిలో ప్రమోషన్స్ ప్లాన్ చేసి వారి వద్దకు చేర్చడమే కాకుండా అసాధ్యం అనుకున్న ఆస్కార్ పురస్కారాన్ని కూడా దక్కించుకుని సుసాధ్యం అనిపించాడు. ఈ నేపథ్యంలో వారణాసి- కోసం కూడా ఇదే తరహాలో ప్లాన్ లు చేస్తూ నిర్మాణ దశలోనే ప్రపంప దిగ్గజాల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. 2027, మార్చిలో భారీ స్థాయిలో రిలీజ్ కానున్న ఈ మూవీ షూటింగ్ మరో ఎనిమిది నెలలు బ్యాలెన్స్ ఉంది. పక్కా ప్రణాళికతో ఇండియన్ సినిమాల్లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఊహించని విధంగా వరల్డ్ సినీ లవర్స్‌ని సంభ్రమాశ్చర్యాలకు లోను చేయాలనే ప్లాన్‌తో జక్కన్న తెరకెక్కిస్తున్న ఈమూవీకి కీరవాణి మ్యూజిక్ చేస్తుండగా, విజువల్ ఎఫెక్ట్స్ వర్క్‌ని శ్రీనివాస్ మోహన్ సమకూరుస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈమూవీ ఇండియన్ సినీ హిస్టరీని ఎలా రీ క్రియేట్ చేస్తుందో చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com